## ::: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" :::

::: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ జి. నాగేశ్వర నాయుడు - 29.12.2021 :::

**01.** పల్లవి : దొరకునా ఇతని కృప తుదిపదంబు ।
అరిది విభవము వొల్లమనినాఁ వొదలు ॥ ॥ దొరకునా ॥

**02.** చరణం : సొంపలర ఇతఁడు కృపఁజూచు టరుదనికాక ।
ఇంపు సామాన్యమా ఇతని కరుణ ।
లంపటము ఘనమైన లక్ష్మీ కటాక్షములు ।
సంపదలు తోడనే చల్లువెదలాడి ॥ ॥ దొరకునా ॥

**03.** చరణం : తగనితనిపై భక్తి తగులు టరుదనికాక ।
నగుట సామాన్యమా ననిచి ఇతఁడు ।
జగదేక హితములుగ సరసతలు సౌఖ్యములు ।
దిగులువాయఁగ నితఁడు దిప్పు దీరాడు ॥ ॥ దొరకునా ॥

**04.** చరణం : తిరు వేంకటాద్రి సిద్ధించు టరుదనికాక ।
మరుగఁదను నిచ్చునా మరియొకరిని ।
ఇరవైన భోగములు ఇష్ట సామ్రాజ్యములు ।
విరివిగొని ఇతని దయవెంటనే తిరుగు ॥ ॥ దొరకునా ॥

- - -